## ఘనంగా శ్రీ పుష్కర సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం



జనప్రియానగర్‌లోని అభయాంజనేయస్వామివారి దేవాలయాన్ని దర్శించుకున్న జగదీశ్వర్‌గౌడ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియనగర్ 1లోని శ్రీ అభయాంజనేయస్వామివారి దేవాలయంలో నిర్వహించిన పుష్కర శ్రీసీతారామాల స్వామివారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పుష్కర సీతారామల స్వామివారి కళ్యాణానికి శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్‌గౌడ్ హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో జనప్రియ శ్రీ అభయాంజనేయస్వామివారి దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణాలు



హనుమాన్ చాలీసా పారాయణాన్ని నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** విశ్వ హిందు పరిషత్ (విహెచ్‌పి) ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం పద్మా కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో లోకకళ్యాణార్థం హనుమాన్‌ఛాలీసా పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిర్వాహకులు రామ లింగేశ్వరరావు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విహెచ్‌పి ప్రముఖులతో పాటు స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొని హనుమాన్ ఛాలీసా పారాయణం కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం ఆలయం నిర్వాహకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.

## ఉగ్రదాడికి వ్యతిరేకంగా రెడ్‌క్రాస్‌సొసైటీ నిరసన

**చిక్కడపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** పహల్గావ్ జరిగిన ఉగ్రదాడికి నిరసన తెలియచేస్తూ ఇండియన్ రెడ్ క్రాస్ హైదరాబాదు బ్రాంచ్ లో మంగళవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రాంచ్‌హెడ్ చైర్మన్ మామిడి భీమిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యరకమంలో ప్లకార్డులను చేతబూని తీవ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తీవ్రవాదులపై పోరుకు భారత ప్రభుత్వం తీశుకునే కార్యక్రమాలకు ఇండియన్ రెడ్ క్రాస్ హైదరాబాదు బ్రాంచ్ అన్నీ విధాల సహకరిస్తుందని భీమిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో అని చైర్మన్ మామిడి భీమిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులఉ మాజిద్, సత్యనారాయణ రెడ్డి, రియాజ్, నరసింహారెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

## భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం
### -ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**అత్తాపూర్ ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్ పరిధిలోని టిజిఐఆర్‌డి ఆడిటోరియంలో తహసీల్దార్ బొమ్మ రాములు ఆధ్వర్యంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ....ధరణి చట్టంతో రైతులు ఎంతో నష్టపోయారని చాలా మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడారని తెలిపారు.భూభారతితో సమస్యలు సులభంగా పరిష్కారం అవుతున్నాయని దింతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. భూభారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని పెండింగ్ లో ఉన్న సాదా బైనామ వివిధ అన్ని రకాల పనులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతున్నాయని భూ భారతి చట్టం అందరికి ఉపయోగకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకట్ రెడ్డి ,తహసిల్దార్ రాములు,ఎమ్మార్వో ,వివిధ గ్రామాల రైతులు,ప్రజాప్రతినిధులు,అధికారులు,పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ,షాదిముబారక్ చెక్కులు అందజేత



**అత్తాపూర్ ఏప్రిల్ 30,ప్రభాతవార్త :** కళ్యాణ లక్ష్మీ,షాదిముబారాక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ తెలంగాణ ఇన్స్టిట్యూట్ రూలర్ డెవలప్మెంట్ కార్యాలయంలో రాజేంద్రనగర్ మండలంలోని లబ్దిదారులకు 462షాదీముబారక్,102 కళ్యాణ లక్ష్మీ, మొత్తం 564చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకొని ఆర్థికంగా లబ్దిపొందాలన్నారు. పేదింటి యువతుల వివాహానికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ఎంతో లబ్ధిచేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకట్ రెడ్డి,తహసీల్దార్ రాములు,డివిజన్ అధ్యక్షులు ,పార్టీ నాయకులు,సిబ్బంది ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## లింగాయత్‌ల సంప్రదాయ ఉత్సవం బసవ జయంతి

**నాంపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

బసవ/ బసవేశ్వర జయంతి దక్షిణ భారతదేశమంతటా ముఖ్యంగా కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉత్సవంగా జరుపుకుంటారని తెలంగాణ రాష్ట్ర బసవ కేంద్ర అధ్యక్షుడు ఎం.నాగ్‌నాథ్ అన్నారు. భవాని జ్యువలరీలో జరిగిన మహాత్మ బసవేశ్వర 892వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని రాజేష్, శివకుమార్, ధర్మేంద్ర పుజారి, జ్యోతి, విద్య, రాధిక, శ్రీనివాస్, వీరేష్ కామశెట్టి తదితరులతో కలిసి బసవ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా పూజలు నిర్వహించి ప్రసంగించారు. 12వ శతాబ్దపు కవి, తత్వవేత్త, లింగాయత్ సంప్రదాయం వ్యవస్థాపక సాధువు బసవన్న పుట్టిన రోజును సూచిస్తుందన్నారు. బసవేశ్వరుడు సమాజంలో కులవ్యవస్థ, వర్ణవిభేదాలు, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని కొనియాడారు. అందరికీ సమాన అవకాశాలు ఉండే సమాజాన్ని విశ్వసించేవాడని తెలిపారు. ఆయన అనుభవ మంటపం అనే అకాడమీని స్థాపించాడని, అది ఇప్పటి మన పార్లమెంటు తరహాలు ఉంటుందని, ఇక్కడ అన్నిరకాల కులాలు, జాతులు తమ సమస్యలు వినిపించేవారని అన్నారు.

## శ్రీ శ్రీ మహా ప్రస్థానం ప్రపంచ సాహిత్య చరిత్రలోనే అత్యుత్తమ చైతన్య మహాకావ్యం



ప్రసంగిస్తున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వవైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 30 (ప్రభాతవార్త):** సామ్యవాద భావనలతో అభ్యుదయ ఆలోచనలతో నిండిన మహాకవి శ్రీ శ్రీ మహా ప్రస్థానం ప్రపంచ సాహిత్య చరిత్రలోనే అత్యుత్తమ చైతన్య మహా కావ్యం అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. సమత మానవత పునాది శ్రీశ్రీ కవిత అని చెప్పారు. బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావి.ఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా మహా కవి శ్రీ శ్రీ జయంతి యాదిలో సంస్మరణ సమావేశం జరిగింది ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొని మాట్లాడుతూ శ్రీశ్రీ విప్లవ సాహిత్య యుగకర్త అన్నారు. అయన కవిత్యం చదివి సమాజ అసమానతలు పై ఉద్యమించిన వారు కొందరైతే ఎందరో అయన పంథాను అందిపుచ్చుకొని కవితా రచన చేపట్టారని వివరించారు. సినీ పాటల రచయిత గానూ శ్రీశ్రీ అవకాశం వున్న సందర్భాలలో సామ్యవాద భావాలనే పాటలలో నింపారని చెప్పారు. తెలుగు వీర లేవరా అనే పాట ఉత్తమ గీతంగా కేంద్ర ప్రభుత్వ అవార్డ్ పొందడం విశేషం అని చెప్పారు. సభలో గాయకుడు శ్రీధర సుబ్రహ్మణ్యం గాన సభ పాలకవర్గ సభ్యురాలు గుండవరపు గీత పాల్గొన్నారు.

## మణికొండ తిరుమలహిల్స్ కాలనీ పార్కు కబ్జాను అడ్డుకున్న స్థానికులు

**- పనులు ఆపివేయించిన మున్సిపల్ కమిషనర్**



మణికొండ తిరుమలహిల్స్ కాలనీ పార్కులో జేసీబీతో కబ్జాకు యత్నిస్తున్న ప్రైవేటు వ్యక్తులు.

**నార్సింగి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మణికొండ తిరుమల హిల్స్ కాలనీలో ఉన్న పార్కు స్థలంను కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. వెంటనే స్థానికులు అడ్డుకొని, మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్‌కు విషయంను తెలిపారు. కమీషనర్ వెంటనే స్పందించి టిపిఒ సంతోష్‌సింగ్‌తో పార్కులో జరుగుతున్న పనులను వెంటనే ఆపివేయించారు. కమీషనర్ స్పందన పట్ల తిరుమలహిల్స్ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పుప్పాలగూడ సర్వే నెంబర్ 8,119.లలో 6.వేల గజాల స్థలంలో పార్కు ఉంది. ఈ స్థలంను కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నం చేస్తున్నారు. ఈ వ్యవహారమంతా కోర్టులో కేసు నడుస్తుంది. ఇంతలో బుధవారం కొందరు వచ్చి జేసీబీలతో మట్టి తొలగించే ప్రయత్నం చేశారు. స్థానికులు గమనించి కబ్జాను అడ్డుకున్నారు. ఈ స్థలం కబ్జార్పణం కాకుండా ఉండేందుకు అధికారులు దీని చుట్టూ ఫెన్సింగ్ వేసి, సూచిక బోర్డులు పెట్టాలని కోరుతున్నారు. ఈ విషయంను గత కొంత కాలంగా కోరుతున్నా సంబంధిత అధికారులు సానుకూలంగా స్పందించడం లేదని తిరుమల హిల్స్ కాలనీ వాసులు పేర్కొన్నారు. అధికారులు ఫెన్సింగ్ వేయకుండా, సూచిక బోర్డులు పెట్టకుండ పరోక్షంగా కబ్జాదారులకు సహకరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అంతర్జాతీయ శ్రామికవర్గ పోరాట దినంగా మేడేను జరుపుకోవాలి

**సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**

139వ అంతర్జాతీయ శ్రామికవర్గ పోరాట దినంగా మేడేను జరుపుకోవాలని తెలంగాణ భవన నిర్మాణ చైతన్య కార్మిక యూనియన్, కార్మిక హక్కుల పోరాట సంఘం కార్మిక లోకానికి పిలుపునిచ్చాయి. జంటనగరాలలోని 16 పారిశ్రామిక వాడల్లో, పరిశ్రమల్లో, బస్తీలు, గ్రామాల్లో గురువారం మేడే ఉత్సవాలను కార్మికులు సమరోత్సాహంతో జరుపుకోవాలని ఆసంఘాలు కోరాయి.ఈ మేరకు బుధవారం ఎస్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్మిక సంఘాల నేతలు సురుగ ప్రభాకర్, తుమ్మల ప్రపుల్ రామ్‌రెడ్డి, ఎస్.రవి, నర్సింహ్మా, చంద్రశేఖర్ ప్రసాద్, ఆంజనేయులు తదితరులు మేడేకి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కోట్లాది మంది కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా 4 కోడ్‌లుగా మార్చి యాజమాన్యాలకు ప్రయోజనాలు చేకూర్చుతూ కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నాదని ధ్వజమెత్తారు. ఈ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఇప్పటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ళు నిర్మించి కేటాయించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను బడా పారిశ్రామిక వేత్తలకు, ప్రైవేటు పెట్టుబడి దారులకు కట్టబెట్టరాదని, ఉద్యోగం, ఉపాధి కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్మిక నేతలు

## భూత్ స్థాయి నుంచి బిజెపిని బలోపేతం చేయాలి : గణేష్



నార్సింగిలో జరిగిన బిజెపి ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి గణేష్.

**నార్సింగి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** రాబోయే కాలమంతా బిజెపిదేనని, భూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై నాయకులంతా శ్రద్ద వహించాలని రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి గణేష్ పేర్కొన్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంను అధ్యక్షులు మెండె నాగేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గణేష్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. అందుకు ఇప్పటి నుంచే బిజెపి నాయకులు, కార్యకర్తలు శ్రమించాల్సి న అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోనే కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమాబివృద్ది పనులను గడప గడపకు తీసుకెళ్లాలని, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులను పరిష్కరించేంత వరకు ఉద్యమించాలని సూచించారు. ప్రజల మధ్యనే ఉండే నాయకులను ప్రజలు నమ్ముతారని, నిరంతరం బిజెపి నాయకులు ప్రజల మధ్యనే ఉండాలని తెలిపారు. పార్టీ కోసం పని చేసే వారికి పార్టీ తగిన గుర్తింపునిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుద్దాల లక్ష్మీనారాయణ, బిక్షపతి యాదవ్, ఆదిత్యరెడ్డి, శివరాజ్, నర్సింగ్‌రావ్, శేఖరప్ప, కిరణ్, బ్రహ్మాచారి, సాయికిరణ్, చెన్నయ్య, కృష్ణ పాల్గొన్నారు.

## ఇంట్లో ఉంటున్న వారిని బలవంతంగా బయటకు పంపి ఆక్రమించే యత్నం

**-బాధితులకు బాసటగా నిల్చి తిరిగి ఇంట్లోకి పంపిన బేగంపేట పోలీసులు**


**బేగంపేట ఏప్రిల్ 30,ప్రభాతవార్త**

ఇంట్లో ఉంటున్న వారిని బయటకు పంపి తన మనుషులతో ఓ మహిళ అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించిన సంఘటన బేగంపేట పోలీసుస్టేషన్ పరిధిలోని మయూరిమార్గ్‌లో బుధవారం చోటుచేసుకుంది. అయితే బాధితురాలి ఫిర్యాదు మేరకు ఏసీపీ గోపాలకృష్ణ మూర్తి ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించిన వారికి నచ్చజెప్పి ముందు ఇంట్లో నివసిస్తున్న మహిళలకు బాసటగా నిల్చారు.బాధితురాలికి న్యాయం చేసారు. బేగంపేట పోలీసులు.ఇన్స్‌పెక్టర్ బి.ప్రసాదరావు కథనం మేరకు వివరాలిలా మయూరిమార్గ్ లోని ఆర్ కే టవర్స్106 ప్లాట్‌కు సంబంధించి హరిత,మమత అనే మహిళల మధ్య వివాదం కొనసాగుతుంది.అయితే గత 30 సంవత్సరాలుగా ఈ వివాదం నడుస్తుంది.ప్లాట్‌కు కేర్ టేకర్ గా ఉన్న మమత ద్వారా ఇంటిని రేఖ, అన్నపూర్ణ అనే అక్కా చెల్లెళ్లు అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు.కాగా బుధవారం హరిత అనే మహిళ రేఖ ,అన్నపూర్ణ అనే అక్కా చెల్లెళ్లను ఖాళీ చేయించేందుకు వారింటికి వెళ్లి బలవంతంగా వారిని బయటకు పంపి తాళం వేసారు.దీంతో రేఖ బేగంపేట పోలీసులను ఆశ్రయించింది.తాము మమత అనే కేర్ టేకర్ ద్వారా ఇల్లు అద్దెకు తీసుకున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారు.పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని హరితతో మాట్లాడారు.అధికారిక పత్రాలేమైనా ఉంటే న్యాయస్థానం ద్వారా సమస్యను న్యాయపరంగా పరిష్కరించుకోవాలని, అద్దెకున్న వారిని బలవంతంగా ఖాళీ చేయించడం సరికాదని సర్దిచెప్పారు.హరితకు సంబంధించిన న్యాయవాదితో కూడా పోలీసులు మాట్లాడారు.బాధితురాలు రేఖ తిరిగి ఫ్లాట్‌లో ఉండేలా వారికి సర్ది చెప్పి వివాదాన్ని పరిష్కరించారు.

## నేటి నుంచి అంగన్‌వాడీ టీచర్లకు మే నెలంతా వేసవి సెలవులు

**సైఫాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:**

అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు మే నెలంతా వేసవి సెలవులు ప్రకటించిన రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, కమిషనర్ క్రాంతివెస్లీకు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి ధన్యవాదాలు తెలిపారు. తమ అసోసియేషన్, ఇతర సంఘాలతో కలిసి బుధవారం కమిషనర్ కార్యాలయంలో జరిగిన చర్చల్లో వేసవి కారణంగా టీచర్లకు, పిల్లలు, తల్లులు అంగన్‌వాడీ కేంద్రాలకు రావాలంటే కష్టతరంగా ఉందని, సెలవులు ప్రకటించాలని చేసిన విజ్ఞప్తి మేరకు నెల రోజులపాటు సెలవులు ప్రకటించారని ఆమె తెలిపారు. అలాగే మిలిగిన అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల సమస్యలను కూడా పరిష్కారించాలని ఆమె కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.



సికింద్రాబాద్ ఆర్మిప్రాంతంలో తాడ్‌బండ్ నుండి బాపుజానగర్ పోయే రోడ్డు ప్రక్కన పెద్ద గొయిపడిన దృశ్యం

## కాంట్రాక్ట్ అధ్యాపకులు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలం : చైర్మన్ ప్రొ.బాలకృష్ణారెడ్డి



ఆందోళన నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

**తార్నాక, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలోని కాంట్రాక్టు అధ్యాపకులు గత 24 రోజులుగా వివిధ రూపాలలో ఆందోళన చేస్తూ గత 12 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తూ ఉన్నారు. నిన్న, మొన్న ప్రభుత్వంలోని పెద్దలు అధికారులతో జరిగిన సంప్రదింపులు, సీఎంను కలిసిన, ప్రభుత్వ సలహా దారుడు కేశవరావు,ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి సూచన మేరకు ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి దీక్ష శిబిరానికి బుధవారం వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మీ డిమాండ్లను సానుకూలంగా పరిశీలిస్తోందని త్వరలోనే మీ సమస్య పరిష్కరించబడుతుందని వారికి హామినిచ్చారు. దీంతో ఉద్యమాన్ని, నిరవధిక సమ్మెను తాత్కాలికంగా ఆపివేస్తున్నట్టు, కాంట్రాక్టు అధ్యాపకుల జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటి కమిటీ తెలియజేసింది. తమ నిరవధిక సమ్మె కాలంలో తమ కష్టాలను తమ డిమాండ్లను అర్థం చేసుకొని సహకరించిన రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలకు, అధికారులకు, యూనివర్సిటీలలోని అధికారులకు, పెద్దలకు, కృతజ్ఞతలన్నారు. ఈ రోజు కార్యక్రమంలో డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ సీమర్ల విజేందర్ రెడ్డి, డాక్టర్ పరుశరామ్,డాక్టర్ ఉపేందర్, డాక్టర్ వేల్పుల కుమార్, డాక్టర్ తాళపల్లి వెంకటేష్, డాక్టర్ ఓ. కృష్ణయ్య, డాక్టర్ చెన్న గౌడ్, డాక్టర్ రేష్మా రెడ్డి, డాక్టర్ కవిత, డాక్టర్ వినీతపాండే, డాక్టర్ కృష్ణమూర్తి,డాక్టర్ కృష్ణవేణి,డాక్టర్ వెంకటేష్, డా.తిరుపతి, పాల్గొన్నారు.

## జనాభా లెక్కల్లో కులగణన చేపట్టడం చారిత్రాత్మకం

**-రాష్ట్ర బిసి కమిషన్ మాజీ చైర్మన్ డా. కృష్ణమోహన్‌రావు**

**నాంపల్లి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** కేంద్రప్రభుత్వం వచ్చే జనాభా లెక్కల్లో కులగణనను చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంత 75కోట్లకుపైగా ఉన్న బిసి వర్గాల చిరకాల కోరికను కేంద్రం గౌరవించినట్లు, ఈ నేపథ్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 2011లో జరిగిన సామాజిక ఆర్థిక కులగణాంక సర్వే గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధిశాఖల ఆధ్వర్యంలో చేపట్టినప్పటికీ ఆ గణాంకాలు పూర్తిగా ప్రజలందరికీ అందుబాటులోకి రాలేదన్నారు. ఈసారి స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటిసారి కేంద్రప్రభుత్వం అధికారికంగా జనాభా లెక్కల విభాగం ద్వారా కులగణనను నిర్వహించబోతోందని వకుళాభరణం వివరించారు. కేంద్రప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో గణాంకాలు అందుబాటులోకి వచ్చేనాటికి నిరంతర పర్యవేక్షణ, లక్ష్యమైన నడత, బిసిలకు ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన నిధుల కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగుకు మార్గం సుస్పష్టం అవుతుందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఈ అంశాల న్నింటికి సమగ్ర సమన్వయంగా పనిచేసేలా కేంద్రం ప్రత్యేకంగా ఒక ఓబిసి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని కృష్ణమోహన్‌రావు కోరారు.

## పరశురాముని జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



పరశురాముని ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త**

126 జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్టపై గల పరశురాముడి దేవాలయంలో బుధవారం నిర్వహించిన పరశురాముడి జయంతి వేడుకల కార్యక్రమానికి బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై పరశురామ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరశురాముడి కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న కమిటీ హాల్‌కు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు రాం గోపాల్ సింగ్, సునీల్ సింగ్, సౌరభ్ సింగ్, రాజేష్ సింగ్, ముకేశ్ సింగ్, మోహన్ సింగ్, ఐపి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### అమ్మవారికి ప్రత్యేక ఎమ్మెల్యే పూజలు

అక్షయ తృతీయ పండుగను పురస్కరించుకొని 126 జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్‌లోని సమయపురం మారెమ్మ మహాలక్ష్మి దేవాలయంలో బుధవారం నిర్వహించిన 18వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలకు బిఆర్‌ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటేష్, ప్రభాకర్, నాగరాజు, త్రివేణి, ఆలయ ధర్మకర్త బి.రామకృష్ణ, చందు, రవి, తిరుమల్ రెడ్డి, శివ్ రాజ్, రవి చారి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్మశాన వాటికకు మోక్ష రథం వాహనం అందజేత



కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ అగర్వాల్ సేవా సమితి అధ్యక్షులు సత్య ప్రకాష్ తాహెల్,శివనారాయణ ఫౌండేషన్ ప్రతినిధులు

**చార్మినార్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

పాతబస్తీ పురానాపూల్ శ్మశాన వాటిక అభివృద్ధి కోసం అన్ని విధాల కృషి చేస్తున్నానని శ్రీ అగర్వాల్ సేవా సమితి అధ్యక్షులు సత్య ప్రకాష్ తాహెల్ అన్నారు.అబిడ్స్‌కు చెందిన శివనారాయణ ఫౌండేషన్ తరుపున సంస్థ ప్రతి నిధులు బుధవారం మోక్ష రథంను ఉచితంగా శ్రీ అగర్వాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నడుస్తున్న పురానాపూల్ శ్మశాన వాటికకు మోక్ష రథాన్ని అందజేశారు. ఈ సందర్బంగా సత్యప్రకాష్ మాట్లాడుతూ నగరంలోని సుదూర ప్రాంతాల నుంచి మృత దేహాలను పురానాపూల్ శ్మశాన వాటికకు తీసుకు రావటానికి మోక్ష రథం వాహనం ఎంతగానో ఉపయోగ పడుతుందని,పురానాపూల్ శ్మశాన వాటికకు మోక్ష రథాన్ని అందజేసి నందుకు ఆయన శివనారాయణ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు.శ్రీ అగర్వాల్ సేవా సమితి సలహాదారులు శశి కాంత్ అగర్వాల్ మాట్లాడుతూ వర్షాకాలంలో మూసీనది నుంచి నీరు శ్మశాన వాటికలోకి వస్తున్నందున త్వరలో ఆ పాత గొడుగులను ఎత్తు చేసి పునరుద్ధరించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివనారాయణ ఫౌండేషన్ చైర్మన్ కమల్ కిశోర్ అగర్వాల్,అధ్యక్షులు తుషార్ అగర్వాల్,శ్రీ అగర్వాల్ సేవా సమితి అధ్యక్షులు సత్యప్రకాష్ తాహెల్,ప్రతినిధులు శశికాంత్ అగర్వాల్,భజరంగ్ లాల్ భాల్ వాలే,అజయ్ అగర్వాల్,టి.సునీల్ అగర్వాల్,ఆశిష్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన నేతలు



పదో తరగతి ఫలితాలలో ప్రతిభ కనబర్చిన మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న రాజకీయ నాయకులు

**నార్సింగి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :**

మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబర్చారు. వీరిని మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి అభినందించారు. ఈ పాఠశాల నుంచి 209.మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 173.మంది ఉత్తీర్ణతను సాధించారు. వీరిలో రేష్మా 544మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. స్వాతి 539, సాయిప్రియా 535 సాధించారు. 8.మంది విద్యార్థులు 500.కు పైగా మార్కులు, 15.మంది విద్యార్థులు 490.మంది విద్యార్థులు సాధించారు. 83.శాతం ఉత్తీర్ణత శాతంను మణికొండ ప్రభుత్వ పాఠశాల సాధించింది. 36.మంది విద్యార్థులు ఫేయిల్ అయ్యారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులందరికి రామకృష్ణారెడ్డి మిఠాయిలు తినిపించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్దోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్, లక్ష్మీశ్రీ, శ్రవణ్ కుమార్, భరత్‌రెడ్డి, చంద్రశేఖర్, శివగంగా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హాస్పిటల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు



హాస్పిటన్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు తధితరులు

**తార్నాక, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** తార్నాకలో నూతనంగా ఏర్పాటు చేసిన మై హెల్త్ హాస్పిటల్‌ను బుధవారం మాజీ మంత్రి హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని సేవలందించాలని సూచించారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ సేవా భావంతో పని చేయాలన్నారు. ఆపదలో వచ్చిన వారికి తప్పకుండా వైద్య అందించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులకు స్వయంపాకం కిట్‌లు పంపిణీ



మణికొండ గోల్డెన్ టెంపుల్‌లో బ్రాహ్మణులు, గోశాల కార్మికులకు స్వయంపాకం కిట్స్ అందజేస్తున్న అరుణాచల సేవా సత్సంగం ప్రతినిధులు

**నార్సింగి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :** మణికొండ గోల్డెన్ టెంపుల్‌లో బుధవారం అరుణాచల సేవా సత్సంగం ప్రతినిధుల బృందం బ్రాహ్మణులు, గోశాల కార్మికులకు స్వయంపాకం కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, అక్షయ తృతీయ రోజు బంగారం కొనలేని పేదలకు దానం చేయాలని వేదాలలో సూచించారని, ఈ విషయంను తెలుసుకొని అరుణాచల సేవా సత్సంగం ప్రతినిధులు స్వయం పాకం కిట్‌లు అందజేశారని వివరించారు. నిత్యం వేదాలలోని మంత్రాలు పారాయణం చేసే బ్రాహ్మణులకు దానాలు చేసిన వారికి దైవం అండగా ఉంటరాని తెలిపారు. బ్రాహ్మణులు చతుర్వేదాలను కంఠస్థం చేసి, భావి పౌరులకు అందిస్తూ, మన సనాతన ధర్మం ఇంకా మనుగడలో ఉండడానికి కృషి చేస్తున్నారని, అలాంటి బ్రాహ్మణులకు మనవంతు సహకారం అందించాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుద్దోలు శ్రీరాములు, ఏర్పుల కుమార్, స్రావం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏ జెండానో గూగుల్‌లో చూసుకోండి పోలీసులకు ఎమ్మెలే రాజాసింగ్ చురకులు

**గోషామహల్,ఏప్రిల్ 30ప్రభాతవార్త:**

జమ్ముకాశ్మీర్ పహల్గామ్‌లో భారత పర్యాటకులపై కాల్పులు జరిపిన ఉగ్రవాదులచేతి ప్రాణాలు కొల్పోయిన సంఘటన నేపథ్యంలో భారతీయులు అనేక చోట్ల కొవ్వోత్తుల ర్యాలీలు, నిరసనలు చేపడుతూ పాకిస్తాన్ జెండాను దగ్దం చేస్తున్నారు.అనేక చోట్ల రహదారులపై పెట్టి నిరసన వ్యక్తం చేస్తున్నారు.రహదారులల్లో పెట్టిన జెండాలపై వాహనాలను తీసుకువెళ్తున్నారు.ఎప్పుడు సంచలన మాటలు మాట్లాడి గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్ ప్రచారంలో ఉండే ఆయన ఏకంగా తన కార్యాలయం ద్వారం వద్ద పాకిస్తాన్ జెండా స్టికర్లు నేలపై అతికించించారు.ఎమ్మెల్యే వద్ద పని నిమిత్తం వచ్చే వారు పాకిస్తాన్‌జెండా స్టికర్లు తొక్కి లోనికి వస్తున్నారు.ఈవిషయం స్థానిక మంగళ్‌హాట్ పోలీసులకు తెలియడంతో ఎమ్మెల్యే టి.రాజాసింగ్ కార్యాలయం వద్దకు పోలీసులు అక్కడికి చేరుకుని ముందుగా వాటిని పరిశీలించారు.ఇది పాకిస్థాన్‌జెండా కాదు,ఇస్లామిక్ జెండా అని చెబుతూ పోలీసులు స్టిక్కర్లు తొలగించారు.దీంతో రాజాసింగ్ పోలీసులపై మండి పడ్డాడు.నేను పెట్టింది పాకిస్థాన్ జెండా స్టిక్కర్లు అని కాని పోలీసులు మాత్రం కంగారు పడి స్పష్టత లేకుండా అయోమయానికి గురువుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.అవసరమై గూగుల్‌లేదా యూట్యూబ్‌లో చెక్‌చేసుకోవాలని సూచించారు.జమ్ము కాశ్మీర్‌లో 28మంది ప్రాణాలు తీసిన పాకిస్తాన్ ప్రేరిపిత ఉగ్రవాదులను,త్వరలోనే పాకిస్తాన్‌కు దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో భారత సైన్యం గట్టి బుద్ది చెబుతుందన్నారు.

